అస్మద్గురుభ్యో నమః

# తిరువారాధన క్రమము

ఈ గ్రంథమందు సత్సంప్రదాయ సిద్ధమైన శిష్టాచార యుక్తమైన ప్రపన్న జన తిరువారాధన క్రమము తెలుపబడినది. ఇది లఘు విధానమగుటచే ఆయా ఉపచారములు సమర్పించ బడునపుడు అదనముగ అనుసంధించు మంత్రములు, శ్లోకములు లేకున్ననూ, ఉపచారములలో లోపము గాని, ముఖ్యముగ అనుసంధించ వలసిన వానిలో లోపము గాని ఎంత మాత్రము లేదు. ఈ తిరువారాధనము నాచరించుటకు కవాటోద్ఘాటనము (అంటే తలుపులు తెరచుట) మొదలు కవాట బంధనము వరకు పదునైదు నిమిషములు చాలును. స్నానోపచారము సమర్పించునపుడు పురుషసూక్తమును, నీరాట్టము ద్రావిడ ప్రబంధాధ్యయన సమయమున పల్లాండు, తిరుప్పళ్ళి యెళ్ళుచ్చి, తిరుప్పావైలను పూర్తిగ పఠించినచో యింకొక పదునైదు నిమిషములు మాత్రము పట్టును.

1440 నిమిషములు గల దినములో అత్యంతము ప్రధానమైన తిరువారాధనకు పదునైదు నిమిషములు మొదలు ముప్పది నిమిషములలోపు కాలమును వినియోగించ జాలని నరులను గూర్చి ఏమనుకొనవలెనో....?....

❊ ❊ ❊

# తిరువారాధనకు ఉండవలసిన సామగ్రి

శ్రీదేవి, పెరుమాళ్ళు, భూదేవి, నీళాదేవి, గోదాదేవి, అనంత, గరుడ, విష్వక్సేనులు, శ్రీపరాంకుశులు, శ్రీరామానుజులు, శ్రీవరవరమునులు, (తిరువడిఘుళ్ళు)ఆచార్యుల శ్రీపాదములు, అభయహస్తం, తీర్థవటి.

## పంచపాత్రలను ఉంచు క్రమము

పెరుమాళ్ళు

ప్రక్క తోమ్మగారి

| | | |
|---|---|---|
| | (పూర్ణజలకుభం) స్నాన | |
| అర్ఘ్య | పాద్య | ఆచమన |
| | శుద్ధజల | పతత్ గ్రహపాత్ర (పటికము) |

పూర్ణకుంభము, పటికము, చిన్నతీర్థచెంబు, ఆచార్యారాధనపాత్ర, శ్రీ పాదతీర్థపాత్ర, తులసి, పుష్పములు, దీపముకుంది, చందనము, ఉద్ధరిణెలు, ధూప, దీపహారతులు, బొట్టు పెట్టె, చామరము, పరిమళద్రవ్యములు, దర్భాసనము, ప్లోతవస్త్రము.

## కొన్ని కఠిన పదములు

తిరువిళక్కు - దేవునివద్ద నుండు దీపము ( నూనెతోగాని నేతితోగాని)

తిరువారాధన - భగవదారాధన.

కరతాళత్రయం - ముమ్మారు చప్పట్లు తట్టుట.

ప్రబోధ్య - లేపి,

కవాటం - తలుపు.

- పెరుమాళ్ళు తండ్రి, తల్లి కనుకనే వారి నారాధించాలని అనిపించిన కాలమంతా మంచిదే. 'చెడు తిథివారాలు అంటే, వారి నారాధించాలనిపించని కాలమేకదా.

  వారు తండ్రి, తల్లి కనుకనే పాపం పోవాలనో పుణ్యం లేక మరొకటి కావాలనో అడగక్కర్లేకనే మన అవసరమేదో తగినదేదో చూచి వారే యిస్తారు. అందుకని సంకల్పములో భగవానుని, ఆచార్యుల ఆజ్ఞగ, వారి సేవగ ఈ కైంకర్యాన్ని అర్పిస్తున్నామని చెప్పినచో చాలును.
- తీర్థము తీసుకొనునపుడు ఆచమనము చేసినపుడు చేతిని తలకు రాసుకొనరాదు.
- హారతి ఇచ్చిన తరువాత కళ్ళకు హత్తుకొనకూడదు, భగవంతునకు హత్త తగదు.

  కొబ్బరికాయ కొట్టునపుడు వెనుక పీచును తీయరాదు. వీనిని అవకాశాన్ని కల్పించుకొని ఆచరింతురు గాక!

## కవాటము తెరుచునపుడు చదువు పాశురము

నాయగనాయ్ నిన్ఱ నందగోపనుడైయ
కోయిల్ కాప్పానే, కొడిత్తోన్ఱుం తోరణ
వాశల్ కాప్పానే, మణిక్కదవం తాళ్ తిఱవాయ్,
ఆయర్ శిఱుమియరో ముక్కు, అఱై పఱై
మాయన్ మణివణ్ణన్ నెన్నలే వాయ్ నేర్ న్దాన్
తూయోమాయ్ వందోం తుయిలెళ్ళప్పాడువాన్,
వాయాల్ మున్నం మున్నం మాత్తాదే యమ్మా, నీ
నేశ నిలై క్కదవం నీక్కే లో రెంబావాయ్.

***

# ఆరాధన ప్రారంభము

స్నానానంతరం పరిశుద్ధ వస్త్రములు ధరించి బొట్టుపెట్టుకుని గురుపరంపర అనుసంధించుకొని పెరుమాళ్ళ సన్నిధికి చేరి సాష్టాంగము నమస్కరించి క్రింది శ్లోకములను అనుసంధించుకోవాలి.

అమర్యాదః క్షుద్రః చలమతిః అసూయా ప్రసవభూః,
కృతఘ్నో దుర్మానీ స్మరపరవశో వంచనపరః ।
నృశంసః పాపిష్ఠః కథమహమితో దుఃఖ జలధేః
అపారాత్ ఉత్తీర్ణః తవ పరిచరేయం చరణయోః ॥

నమో నమో వాజ్మనసాతి భూమయే
నమో నమో వాజ్మనసైక భూమయే ।
నమోనమోఽ నంత మహా విభూతయే
నమో నమోఽ నంత దయైక సింధవే ॥

న ధర్మ నిష్ఠోఽ స్మి నచాత్మవేదీ
న భక్తిమాన్ త్వచ్చరణారవిందే ।
అకించనోఽ నన్యగతి శ్శరణ్య!
త్వత్పాదమూలం శరణం ప్రపద్యే ॥

కౌసల్యా సుప్రజా రామ! పూర్వా సంధ్యా ప్రవర్తతే।
ఉత్తిష్ఠ నరశార్దూల! కర్తవ్యం దైవమాహ్నికమ్ ॥

ఉత్తిష్ఠోత్తిష్ఠ! గోవింద! ఉత్తిష్ఠ గరుడధ్వజ! ।
ఉత్తిష్ఠ కమలాకాన్త! త్రైలోక్యం మంగళం కురు ॥

తతోఽ ఖిల జగత్పద్మబోధాయా చ్యుతభానునా ।
దేవకీ పూర్వ సంధ్యాయాం ఆవిర్భూతం మహాత్మనా ॥

ఇతి కరతాళ త్రయేణ భగవంతం ఉద్బోధ్య. కవాటం ఉద్ఘాట్య (3 సార్లు చప్పట్లు చరచి ద్వారములు తీసి పెరుమాళ్ళను మేల్కొలపాలి) నిర్మాల్యము తొలగించి మనసులో ఆవాహన మొదలు

మంగళనీరాజనమువరకు చేయదలచిన ఆరాధనను ఒకసారి పూర్ణముగా భావించి, పంచపాత్రలలో పరిమళ తీర్థమును నింపి తులసీ దళములు వేసి అష్టాక్షరీ మంత్రముతో అభిమంత్రించ వలెను. ముందుగ మనసులో ఆచార్యారాధన చేసుకొని

**"స్వాచార్య శ్రీహస్తేన ఆరాధనాభిముఖో భవేయం"**

(ఆచార్యులు నన్ను తమ చేయిగ ఈ ఆరాధన చేయిస్తున్నారు. అని పెరుమాళ్ళతో విన్నవించి)

స్వశేష భూతేన మయా
స్వీయైః సర్వ పరిచ్ఛదైః ।
విధాతుం ప్రీత మాత్మానం
దేవః ప్రక్రమతే స్వయమ్॥

భగవన్! పుండరీకాక్ష!
హృద్యాగం తు మయా కృతమ్
ఆత్మసాత్కురు దేవేశ! ।
బాహ్యే త్వాం సమ్యగర్చయే ॥

(అని ప్రార్థించి పాదముల చెంత తులసిని అర్పించాలి)

కూర్మాదీన్ దివ్యలోకాన్ తదనుమణిమయం మండపం తత్రశేషం
తస్మిన్ ధర్మాది పీఠం, తదుపరికమలం చామర గ్రాహిణీశ్చ ।
విష్ణుం దేవీ ర్విభూషాయుధగణమురగం పాదుకే వైనతేయం
సేనేశం ద్వారపాలాన్ కుముదముఖ గణాన్ విష్ణు భక్తాన్ ప్రపద్యే॥
సమస్త పరివారాయ సర్వదివ్య మంగళ విగ్రహాయ
శ్రీమతే నారాయణాయ నమః,
సవ్యం పాదం, ప్రసార్య, శ్రితదురిత హరం దక్షిణం కుంచయిత్వా
జానున్యాధాయ సవ్యేతరం ఇతర భుజం నాగ భోగే నిధాయ ।
పశ్చాద్బాహుద్వయేన ప్రతిభటశమనే ధారయన్ శంఖ చక్రే
దేవీ భూషాది జుష్టో జనయతు జగతాం శర్మ వైకుంఠ నాథః ॥

(పెరుమాళ్ళను ఎదురుగా ఉంచి మనసులో కూడ వారిని నింపు కొంటూ)
శ్రీభూనీళాగోదాది దేవీభ్యో నమః,
అనంతగరుడవిష్వక్సేనాది నిత్యసూరిగణేభ్యో నమః,
శ్రీ పరాంకుశపరకాలయతివర వరవర
మున్యాది ఆళ్వారాచార్యేభ్యో నమః,
ఓం సర్వాన్ ధ్యాయామి (ధ్యానించి)
ఆవాహయామి (దోసిలి చూపుతూ రమ్మనిపిలిచి)
స్వాగతం సమర్పయామి, (స్వాగతం పలికి)
రత్న సింహాసనం సమర్పయామి,
(చక్కని ఆసనమున కూర్చుండబెట్టి)
సమస్త పరివారాయ సర్వ దివ్య మంగళ విగ్రహాయ
శ్రీమతే నారాయణాయ నమః,
హస్తయో రర్ఘ్యం సమర్పయామి,
(చేతికి ఒకసారి అర్ఘ్యపాత్రలోని తీర్థమును ఉద్ధరిణెతో అందించాలి)
పాదయోః పాద్యం సమర్పయామి
(పాదములకు రెండుసార్లు పాద్యపాత్రలోని తీర్థమును అందించాలి. ఆ తీర్థాన్ని ప్రతిగ్రహ పాత్రలో పోసి, శుద్ధోదక పాత్రలో ఉద్ధరిణెను శుద్ధిచేసుకోవాలి).
ముఖే ఆచమనీయం సమర్పయామి,
(నోటికి మూడుసార్లు ఆచమన పాత్రలోని తీర్థమును అందించాలి. ఇందాకటివలె శుద్ధిచేసుకోవాలి.)
దంత కాష్ఠ జిహ్వానిర్లేఖన గండూషణ ముఖప్రక్షాళన తాంబూల తైలాభ్యంజన అంగోద్వర్తన ఆమలకచూర్ణ హరిద్రా లేపన స్నాన కూర్చ ప్రసారణాని సమర్పయామి,
(పెరుమాళ్ళకు ముఖశోధన చేసి నూనె రాసి, నలుగు పెట్టినట్లు భావించి, అర్ఘ్య, పాద్య, ఆచమనములను సమర్పించాలి.)

అర్ఘ్యం సమర్పయామి,
పాద్యం సమర్పయామి,
ఆచమనీయం సమర్పయామి
(ముఖం కడిగి నలుగు పెట్టి శుద్ధి చేసి స్నానం చేయించాలి)
స్నానం సమర్పయామి,
స్నానానంతరం శుద్ధ ఆచమనీయం సమర్పయామి,
ప్లోత వస్త్రం సమర్పయామి,
(దేహమును తడి ఆరునట్లు వస్త్రంతో తుడిచి)
వస్త్రయుగ్మం సమర్పయామి,
(చక్కని వస్త్రములను ధరింప చేసినట్లు భావించి తులసినిగాని, పుష్పమును గాని సమర్పించాలి)
ఊర్ధ్వపుండ్రాన్ సమర్పయామి,
(నిలువుగ బొట్టును ధరింప చేయాలి)
యజ్ఞోపవీతం సమర్పయామి,
(యజ్ఞోపవీతమును సమర్పించుచున్నట్లు భావించి పుష్పమును సమర్పించాలి)
దివ్య శ్రీచందనం సమర్పయామి,
(చల్లని చందనమును సమర్పించాలి)
సర్వాభరణాలంకారాన్ సమర్పయామి,
(ఈ విధముగనే పరివారమున కందరకునూ అలంకరణ పర్యంతము ఉపచారములను చేసి)
సమస్త పరివారాయ సర్వ దివ్య మంగళ విగ్రహాయ
శ్రీమతే నారాయణాయ నమః,
తులసీ దళైః పుష్పైశ్చ పూజయామి,

(పుష్పములతో, తులసీ దళములతో మనమనుసంధించు అష్టోత్తర శతనామములు చెప్పుచూ, హృదయమునకు పుష్పమును చూపి దానియందు ప్రేమ నింపి అర్చన చేయాలి)

1. ఓం కేశవాయ నమః
2. ఓం నారాయణాయ నమః
3. ఓం మాధవాయ నమః
4. ఓం గోవిన్దాయ నమః
5. ఓం విష్ణవే నమః
6. ఓం మధుసూదనాయ నమః
7. ఓం త్రివిక్రమాయ నమః
8. ఓం వామనాయ నమః
9. ఓం శ్రీధరాయ నమః
10. ఓం హృషీకేశాయ నమః
11. ఓం పద్మనాభాయ నమః
12. ఓం దామోదరాయ నమః
13. ఓం సంకర్షణాయ నమః
14. ఓం వాసుదేవాయ నమః
15. ఓం ప్రద్యుమ్నాయ నమః
16. ఓం అనిరుద్ధాయ నమః
17. ఓం పురుషోత్తమాయ నమః
18. ఓం అధోక్షజాయ నమః
19. ఓం నారసింహాయ నమః
20. ఓం అచ్యుతాయ నమః
21. ఓం జనార్దనాయ నమః
22. ఓం ఉపేంద్రాయ నమః

23. ఓం హరయే నమః
24. ఓం శ్రీ కృష్ణాయ నమః

ఇచట రామ, కృష్ణ, లక్ష్మి, గోదా, ఆచార్యుల అష్టోత్తర శత నామావళులు అవకాశముననుసరించి అనుసంధించవలెను.

1. ఓం శ్రీ మహాలక్ష్మ్యై నమః
2. ఓం శ్రీ దేవ్యై నమః
3. ఓం శ్రీ భూదేవ్యై నమః
4. ఓం శ్రీ నీళాదేవ్యై నమః
5. ఓం శ్రీ గోదాదేవ్యై నమః
6. ఓం శ్రీ అనంతాయ నమః
7. ఓం శ్రీ గరుడాయ నమః
8. ఓం శ్రీ పరాంకుశాయ నమః
9. ఓం శ్రీమతే రామానుజాయ నమః
10. ఓం శ్రీమద్వరవరమునయే నమః
11. ఓం స్వాచార్యేభ్యో నమః
12. ఓం పూర్వాచార్యేభ్యో నమః

ఓం సమస్త పరివారాయ సర్వ దివ్య మంగళ విగ్రహాయ
శ్రీమతే నారాయణాయ నమః,
ధూపమాఘ్రాపయామి, (చక్కని పరిమళముకల్గిన అగరువత్తులను వెలిగించి స్వామికి చూపండి)
దీపం సందర్శయామి, (దీపమును వెలిగించి స్వామికి చూపండి)
శుద్ధ ఆచమనీయం సమర్పయామి.

★★★